క్లుప్తంగా

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మార్కాపురం: పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సోమవారం మార్కాపురం పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పట్టణానికి చెందిన బి.శంకర్‌రెడ్డి (45)కి మరికొంతమందితో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. వీటి విషయమై ఇటీవల గొడవలు జరుగుతున్న నేపథ్యంలో తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని భావిస్తూ సోమవారం పురుగుమందు తాగాడు. కుటుంబసభ్యులు వెంటనే గుర్తించి పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. టూటౌన్ ఎస్సై సువర్ణ మృతుని కుటుంబసభ్యుల నుంచి వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైల్వేట్రాక్ పక్కన మృతదేహం లభ్యం


జితేందర్ సింగ్ మృతదేహం


రాచర్ల: మండలంలోని సోమిదేవిపల్లె పంచాయతీ పరిధిలోని సంగపేట గ్రామంలోని వెలిగొండ ప్రాజెక్టు నీటి కాలువ సమీపంలో రైల్వే ట్రాక్ వెంబడి మృతదేహం లభ్యమైంది. వివరాల్లోకి వెళితే.. జార్ఖండ్ నుంచి రైల్వే పనులు చేసేందుకు వచ్చిన జితేందర్ సింగ్ అనే వ్యక్తి మద్యం సేవించి నూతనంగా వేస్తున్న డబుల్ రైల్వేలైన్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తలకు తీవ్రంగా గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై కృష్ణపావని సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి వీఆర్‌ఓ యోన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రూ.12.45 లక్షల విలువైన మిరప విత్తనాలు సీజ్


రికార్డులు తనిఖీ చేస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

మార్కాపురం: పట్టణంలో 4 విత్తనాల దుకాణాలపై సోమవారం సాయంత్రం దర్శి వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విత్తన కంపెనీల అనుమతిపత్రాలు లేకుండా విక్రయానికి సిద్ధంగా ఉన్న 26 కేజీల హైబ్రిడ్ మిరప విత్తనాలను సీజ్ చేసినట్లు దొనకొండ ఏఓ లక్ష్మీనారాయణ తెలిపారు. వీటి విలువ సుమారు రూ.12.45 లక్షలు ఉంటుందని తెలిపారు. అనుమతి లేకుండా విత్తనాలు ఎరువులు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి బిల్లులు తీసుకోవాలని ఆయన కోరారు.

వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్‌గా మాగులూరి


మాగులూరి నాగేశ్వరరావు

ఒంగోలు అర్బన్: రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్‌గా ఒంగోలుకు చెందిన మాగులూరి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో జరిగిన వినియోగదారుల సదస్సులో నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా సమాఖ్య ప్రజా సంబంధాల అధికారిగా సింగరి నాగమయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల ఉద్యమాన్ని గ్రామీణ స్థాయికి తీసుకువెళ్లేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్లను వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించి నోడల్ అధికారులుగా నియమించినందున వారితో సంప్రదించి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్‌లు ఏర్పాటు చేసి చిన్నతనం నుంచే వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తామన్నారు.


పెద్దదోర్నాలలో నిరసన తెలుపుతున్న వలంటీర్లు



పొన్నలూరులో పవన్‌కళ్యాణ్‌పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తున్న వలంటీర్లు


సంతనూతలపాడులో నిరసన వ్యక్తం చేస్తున్న వలంటీర్‌లు

పవన్‌కళ్యాణ్‌పై భగ్గుమన్న వలంటీర్లు

- వలుచోట్ల పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మలు దహనం
- నల్లబ్యాడ్జీలతో నిరసన
- పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు

మార్కాపురం:

జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు నీతిబాహ్యామైనవని, ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులకు సమాచారమిస్తున్నారంటూ తమ మనోభావాలను దెబ్బతీశారని జిల్లాలోని వలంటీర్లు నిప్పులు చెరిగారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో మానవహారంగా ఏర్పడి పవన్ వ్యాఖ్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. ర్యాలీలు నిర్వహించి, పవన్‌కల్యాణ్ దిష్టి బొమ్మలు దహనం చేశారు.

■ ఉమన్ ట్రాఫికింగ్ చేస్తున్నామంటూ తమపై ఆరోపణలు చేసిన పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని మార్కాపురం పట్టణ వలంటీర్లు సోమవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఎదుట దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రతి నెలా 1వ తేదీన ఇంటింటికీ వెళ్లి పింఛన్ ఇవ్వడంతోపాటు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న తమపై పవన్ అనుచితంగా మాట్లాడటం తగదన్నారు. ఆయన దగ్గర ఉన్న ఆధారాలను బయటపెట్టాలని డిమాండ్ చేశబూరు. కార్యక్రమంలో వలంటీర్లు డి.ఖాశీం, యూ శ్రీనివాసులు, ఎస్‌కే ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

పవన్ క్షమాపణ చెప్పాలి

తర్లుపాడు: ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులకు సమాచారమిస్తున్నారన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై మండలంలోని పోతలపాడు సచివాలయం వలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్‌కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలియచేశారు. కార్యక్రమంలో జె.గురవయ్య, ఆర్.సురేష్, ఎస్.మీరావలి, ఎస్.రవితేజ, సీహెచ్ రామాంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

■ చీమకుర్తి: వలంటీర్లను కించపరుస్తూ మాట్లాడిన పవన్ కల్యాణ క్షమాపణలు చెప్పాలని సంతనూతలపాడు వలంటీర్లు డిమాండ్ చేశారు. సోమవారం సంతనూతలపాడులోని 1, 2 సచివాలయాల పరిధిలోని వలంటీర్లు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఖండించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన వలంటీర్‌లను పవన్ కల్యాణ్ దారుణంగా మాట్లడటం తగదని హెచ్చరించారు. వలంటీర్లకు క్షమాపణ చెప్పే వరకు నిరసన కొనసాగిస్తామన్నారు. వలంటీర్లకు సంతనూతలపాడు జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, మద్దులూరు సర్పంచ్ బీ.శైలజ సంఘీభావం తెలిపారు.

పవన్‌వి దిగజారుడు మాటలు

పొన్నలూరు: గ్రామ వలంటీర్లపై పవన్‌కళ్యాణ్ చేస్తున్న దిగజారుడు మాటలు మానుకోవాలని వలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు పిల్లిపోగు జీవన్‌కుమార్ హితవుపలికారు. ఆదివారం ఏలూరులో పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పొన్నలూరులో సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వలంటీర్లపై ఇష్టానుసారంగా నిరాధారమైన ఆరోపణలు చేసిన పవన్‌కళ్యాణ్ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం పవన్‌కళ్యాణ్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్సై రాజారావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌కే గౌస్‌బాషా, ఎం జక్రయ్య, రాజు, నాగేంద్రబాబు, చిన్న, మోషే తదితరులు పాల్గొన్నారు.

■ పెద్దదోర్నాల: వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై తమకు వెంటనే క్షమాపణ చెప్పాలంటూ మండటంలోని వలంటీర్లు నల్ల బ్యాడ్జీలతో సోమవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం మానవహారంగా ఏర్పడి పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని మహిళా వలంటీర్లు కొడుతూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పవన్ కళ్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్సై అంకమరావుకు ఫిర్యాదు చేశారు.

కొత్తపట్నంలో మానవహారం, ర్యాలీ

కొత్తపట్నం: వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని కొత్తపట్నంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహం నుంచి నినాదాలు చేస్తూ బస్టాండ్ కూడలికి చేరుకుని మానవహారంగా ఏర్పడ్డారు. వలంటీర్లకు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆళ్ల రవీంద్రరెడ్డి సంఘీభావం తెలిపారు. పవన్ కళ్యాణ్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, వలంటీర్లకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతూ పిచ్చివాడిలా మాట్లాడటం మంచి పద్ధతి కాదని మండిపడ్డారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓ పి.సుజాతకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బలగాని శ్రీనివాసరావు, తాతా శ్రీను, నాంచార్లు, తుమ్మ పుల్లయ్య, బాబు, కోడూరి వెంకారెడ్డి, వాలింటీర్లు రవి, వెంకటేశ్వర్లు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పే వరకు నిరసన తెలపండి

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్

చీమకుర్తి: నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ ఆరపణలు చేయటం సిగ్గుచేటని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు విమర్శించారు. సోమవారం చీమకుర్తి మండలం తొర్రగుడిపాడులో జగనన్న సురక్ష కార్యక్రమంలో పవన్ వ్యాఖ్యలపై స్పందించారు. కరోనా సమయంలో పవన్ కల్యాణ్, చంద్రబాబు హైదరాబాద్‌లోని ఇళ్లలో కూర్చుంటే, వలంటీర్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయండా కరోనా బాధితుల ఇళ్లకు వెళ్లి నిర్భయంగా సేవలందించారని గుర్తు చేశారు. అలాంటి వలంటీర్లపై పవన్ కళ్యాణ్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు. పవన్ కల్యాణ్‌కు బుద్ధి వచ్చి క్షమాపణ చెప్పే వరకు నిరసన తెలపాలని వలంటీర్లకు పిలుపునిచ్చారు.


మార్కాపురంలో పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు


తర్లుపాడులో పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న వలంటీర్లు


కొత్తపట్నంలో ర్యాలీలో పాల్గొన్న వలంటీర్లు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరుతో టోకరా


స్పందనలో ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ మలికాగర్గ్

ఒంగోలు టౌన్: సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరుతో ఒంగోలుకు చెందిన అవర్ జాబ్ సొల్యూషన్ అనే సంస్థ నిర్వాహకుడు వంశీకృష్ణ రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని బేస్తవారిపేటకు చెందిన టి.రమణారెడ్డి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఎస్పీ మలికాగర్గ్‌కు ఫిర్యాదు చేశారు. తన బావమరిదికి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలకడంతో రూ.2 లక్షలు ఇచ్చామని, నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ లేఖ ఇచ్చి మోసం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పుడు తాము ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వమని అడుగుతుంటే సమాధానం చెప్పడం లేదని వాపోయారు.

■ సింగరాయకొండలోని శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన రవిచంద్ర కుమార్ తమకు తెలియకుండా తమ ధ్రువీకరణ పత్రాలతో ఫైనాన్స్‌లో టీవీ కొన్నాడని, ఇప్పుడు ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు ఈఎంఐ కట్టమని తమను వేధిస్తున్నారని అదే గ్రామానికి చెందిన పి.సుబ్రమణ్యం ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. స్పందనకు మొత్తం 96 ఫిర్యాదులు రాగా వాటిపై స్పందించిన ఎస్పీ వెంటనే ఆయా పోలీసుస్టేషన్లకు ఫోన్ చేసి మాట్లాడారు. స్పందన ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైం) శ్రీధర్ రావు, ట్రాఫిక్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఒంగోలు సబ్‌డివిజన్ డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి, డీఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, ఐసీసీఆర్ సీఐ దుర్గాప్రసాద్, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కలలు సాకారం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున


విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

సింగరాయకొండ: విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కన్న కలలు సాకారమవుతున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఇంగ్లిష్‌లో విద్యార్థినులు మాట్లాడుతుంటే ముచ్చటేస్తోందని చెప్పారు. తిరుపతి నుంచి విజయవాడ వెళ్తున్న ఆయన సింగరాయకొండలోని బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం రాత్రి ఆకస్మికంగా తినిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ సరదాగా మాట్లాడారు. పాఠశాలలో వసతులు, భోజనం గురించి 5, 8వ తరగతి విద్యార్థినులను ప్రశ్నించగా అంతా బాగుందని చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఓ విద్యార్థినికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పడంతోపాటు పలువురికి ఆటోగ్రాఫ్ ఇచ్చారు. పాఠశాలలో సైన్సు గ్రూప్ ఏర్పాటు చేస్తామని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు బదులిచ్చారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఎస్సై టి.శ్రీరామ్, ఏఎస్సై షేక్ మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు


రావులకొల్లులో మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న వరికూటి అశోక్‌బాబు


మద్దిపూడి : అర్హులకు సర్టిఫికెట్లు ఇస్తున్న అశోక్‌బాబు


కలికవాయలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

పొన్నలూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో అన్ని వర్గాల ప్రజలకు పూర్తి స్థాయిలో మేలు కలుగుతోందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని రావులకొల్లు, పైరెడ్డిపాలెం సచివాలయాల పరిధిలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులతో ఇంటింటి సర్వే చేపట్టి అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందిండమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. రావులకొల్లులో 452, పైరెడ్డిపాలెంలో 495 అర్హత పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ కల్పన, డీటీ స్రవంతి, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, తాటికొండ వెంకట్రావు, చిడిపోతు ఆంజనేయులు, పూనాటి మల్లికార్జున, బెల్లం రవణయ్య, నల్లూరి వెంకట్రావు, సర్పంచ్ కర్నా సావిత్రి, కర్నా మస్తాన్‌రెడ్డి, నగిలి శ్రీనువాసులురెడ్డి, శ్రీరాములరెడ్డి, సన్నపురెడ్డి మాలకొండారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండపి: గ్రామ స్వరాజ్యం జగనన్న ప్రభుత్వంలో సాధ్యమైందని వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వరికూటి అశోక్‌బాబు పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.అంకయ్య, మండల సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఆరికట్ల కోట్లింగయ్య, ఆరికట్ల హరినారాయణ, కసిరెడ్డి శేఖర్ రెడ్డి, సరాల చిన్నబ్బాయి, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని కె.ఉప్పలపాడు గ్రామంలో తహసీల్దార్ టి.సింగారావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని కలికవాయలో 711 దరఖాస్తులు రాగా 680 మందికి, సింగరాయకొండ-1 సచివాలయ పరిధిలో 680 దరఖాస్తులకుగాను 607 మందికి సర్టిఫికెట్లు అందజేసినట్లు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా వివరించారు. జరుగుమల్లి మండలం చిర్రికూరపాడు, కె బిట్రగుంటలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ జలజాక్షి, తహసీల్దార్లు సిహెచ్ ఉష, ఎస్.ఉషారాణి, సర్పంచ్‌లు తాటిపర్తి వనజ, చిడిపూడి వెంకటరత్నం, ఎంపీటీసీ సోమిశెట్టి వాసవీదేవి, ఉలిచి ఇందిర, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు పాల్గొన్నారు.

మద్దిపూడి: రైతు భరోసా కేంద్రాలు రైతులకు రక్షణ కవచాల్లా పనిచేస్తున్నాయని వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని చిలంకూరు, ధర్మవరం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మండలంలో పంట నష్టపోయిన రైతులకు 2022 సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం 37 కోట్లు బీమా పరిహారాన్ని అందజేసిందన్నారు. గత ప్రభుత్వంలో నీరు-చెట్టు కింద నిధులు దోచుకోవడమేకానీ రైతులకు ఒక్క రూపాయి అయినా నష్టపరిహారం ఇచ్చిందా? అని ప్రశ్నించారు. చిలంకూరు గ్రామంలో కంది రైతులకు రూ.1.60 కోట్లు పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, తహసీల్దార్ సిహెచ్ కృష్ణారావు, ఈఓఆర్డీ ఎస్‌కే నాగూర్‌వలి, సర్పంచ్ మేకం బ్రహ్మయ్య, ఇతర నేతలు పాల్గొన్నారు.

పామూరు: జగనన్న సురక్ష పథకం ద్వారా క్షేత్రస్థాయిలో సులభతరంగా సమస్యలు పరిష్కారమవుతున్నాయని తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని చింతలపాలెం, తూర్పు కట్టకింద పల్లె గ్రామ సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్షలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులకు సర్టిఫికెట్లను వారు పంపిణీ చేశారు. ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు మెడబలిమి గురవయ్య, నీరుకట్టు వేణు, ఎంపీటీసీ మెడబలిమి ఆదిలక్ష్మమ్మ, ఖాదర్‌బాషా, నీరుకట్టు హరిబాబు, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ప్రజా శ్రేయస్సే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. సోమవారం హాజీపురం, సీతారాంపురం గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష సభలు నిర్వహించారు. ఎంపీపీ గాయం సావిత్రి హాజీపురం సచివాలయంలో జరిగిన జగనన్న సురక్షలో పాల్గొని మాట్లాడారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. హాజీపురంలో 483, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, తహసీల్దార్ ఎస్ హరిబాబులు సీతారాంపురంలో 297 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు, తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఎంపీటీసీలు ఉడుముల సుబ్బారెడ్డి, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, సచివాలయల గృహ సారథుల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల కుంటుంబాల్లో ఆర్థికభరోసా నింపుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని నుచ్చుపొదలో సోమవారం రాత్రి గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. . ఈసందర్భంగా గ్రామానికి చెందిన హనుమంతు మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ లైన్ సరిగా లేదని నూతన విద్యుత్‌లైన్ మంజూరుచేయించి విద్యుత్ ఇక్కట్లు తీర్చాలని కోరగా విద్యుత్ శాఖాదికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. గ్రామానికి చెందిన బీబీ, నాగరాజులు నివేశనాస్థలాలు మంజూరుచేయించాలని కోరగా దరఖాస్తు చేసుకోవాలని త్వరితగతిన మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, సర్పంచ్ పిన్నిక వెంకట రమణమ్మ, గోళ్ల వెంకటేశ్వర్లు, దారపనేని కొండబాబు, పిన్నిక రత్తయ్య ఇతర నేతలు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు



కుక్కల దాడిలో గాయపడ్డ విద్యార్థులు

పీసీపల్లి: కుక్కల దాడిలో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటల నిమిత్తం బయటకు వచ్చిన ముగ్గురు విద్యార్థులు సూరా మధుసూధన్‌రెడ్డి, నరహరి జశ్వంత్ రెడ్డి, ముగతోటి బాల ఆదిత్యలను పిచ్చికుక్కలు తీవ్రంగా దాడి చేశాయి. ముగ్గురు విద్యార్థులకు మెడకు, చేతికి, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో భయాందోళన చెందిన ప్రజలు ఒక్కసారిగా బయటకు రావాలంటే కూడా బిక్కుబిక్కుమనే పరిస్థితి ఏర్పడింది.

సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

- కలెక్టర్ దినేష్‌కుమార్
- విద్యుత్ అధికారులపై ఎమ్మెల్యే బుర్రా తీవ్ర ఆగ్రహం
- వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని విద్యుత్ అధికారులకు కలెక్టర్ ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పక్కన ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: నియోజవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అధికారులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. స్థానిక పవిత్ర కళ్యాణ మండపంలో సోమవారం నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీరు, ఇళ్ల నిర్మాణాలు, ఆర్‌అండ్‌బీ రోడ్లు, విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు భూముల కేటాయింపు, వెలిగొండ జలాలు, పేదలకు అసైన్డ్ భూముల పంపిణీ, పట్టణంలో నీటి ఎద్దడి, అంగన్‌వాడీ భవనాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడి ఇంటికి కరెంట్ కోసం స్తంభాలు అడిగితే వంద కారణాలు, రకరకాల సాకులు చెబుతావ్.. పెద్దలకు, వెంచర్లకు క్షణాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఎలా వస్తున్నాయంటూ తీవ్రంగా మండిపడ్డారు. నియోజకవర్గంలో ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు కావాలి, ఎక్కడ డ్యామేజ్ పోల్స్ మార్చాలన్నది నివేదిక ఇవ్వమని అడిగాను. కనీసం స్పందన ఉందా అంటూ తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం రెండు సబ్‌స్టేషన్లు మంజూరు చేస్తే ఇప్పటి వరకు స్థలాన్ని చూసుకోలేదు. కనీసం నన్ను గాని, తహసీల్దార్‌కు గానీ కలిసి చెప్పారా అంటూ విద్యుత్, డీఈ, ఏడీలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ డీఈఈ, ఏడీల నిర్లక్ష్య వైఖరిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ దినేష్‌కుమార్ వారం రోజుల్లో నియోజవర్గంలోని ఏ వార్డులో ఎన్ని విద్యుత్ స్తంభాలు కావాలి, ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలనేది నివేదిక ఇవ్వాలని డీఈని ఆదేశించారు. కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు తక్షణ స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని, అడ్వాన్స్ పొజిషన్ ఇస్తామని జేసీ తహసీల్దార్లకు చెప్పారు. వదిలేసిన రోడ్ల గుంతల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుంగా తక్షణం చర్యలు చేపట్టాలని పీఆర్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

అనంతరం కలెక్టర్ దినేషకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జలజీవన్ మిషన్ పథకం కింద ప్రతి గ్రామంలో నీటి కనెక్షన్‌లు అందచేస్తామన్నారు. రెండు కోట్ల లోపు టెండర్ అయితే జిల్లా స్థాయిలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏఐబీ అమృత్ పథకం మంజూరైన రూ.134 కోట్ల మంచినీటి పథకం పనులు వేగవంతం అయ్యేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏఐబీ కింద పీఆర్‌లో జరిగే 63 రకాల పనులు త్వరగా చేపట్టాలని, గన్నవరం బ్రిడ్జి నిర్మాణ నిధుల మంజూరు ప్రతిపాదనల్లో ఆర్‌అండ్‌బీ, పీఆర్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్ఈలను ఆదేశించామన్నారు. ఎన్‌హెచ్ 565 రోడ్డు నిర్మాణ పనులు, మరమ్మతులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మార్కాపురంలో మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటీ ఆస్పతి పూర్తయిన వెంటనే జిల్లా ఆస్పత్రిని కనిగిరికి తరలించేందుకు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల విన్నపం మేరకు తగు చర్యలకు డీసీహెచ్‌ను ఆదేశించామన్నారు. పేదలకు అసైన్డ్ భూముల పంపిణీకి నియోజకవర్గంలోని కొండ పోరంబోకు, శివాయి జమిందారీ భూములను గుర్తించి తక్షణ నివేదికను ఇవ్వాలని ఆర్డీఓను ఆదేశించారు. జగనన్న కాలనీల్లో కోర్టు స్టే పిటిషన్‌ల ఎత్తివేతకు తక్షణ చర్యలపై తహసీల్దార్‌లు నివేదికలు తయారు చేయాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి వారం ఎమ్మెల్యే ఇచ్చిన 15 అంశాలపై సమీక్షించి నివేదిక పంపాలని ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. వెలిగొండ జలాలు పీసీపల్లి మండలాని వచ్చేలా తీసుకోవాల్సిన చర్యలపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. జేసీ కె.శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గాయం సావిత్రి, మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీను, ఒకేరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి, మాజీ ఎంపీపీలు పోతు కొండారెడ్డి, గాయం బలరాంరెడ్డి, ఎస్ రంగనాయకులరెడ్డి, ఆర్‌జేడీ, డీఈఓ వీఎస్ సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో తక్షణ సేవలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి



ధ్రువీకరణ పత్రాలు అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా, జంకె వెంకటరెడ్డి

కనిగిరి రూరల్: సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు జగనన్న సురక్ష ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలోని 11, 6 సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని కౌన్సిలర్ దాసరి పద్మ, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూరుశాతం పథకాలను ప్రజలకు అందచేసేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని అధికారులు బాధ్యతగా చేపట్టాలన్నారు. ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు అందచేస్తున్న సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా అండగా నిలబడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ టీడీపీ పాలనలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు జరిగింది శూన్యమన్నారు. వెలిగొండ జలాలతో పశ్చిమ ప్రకాశంతో పాటు మూడు జిల్లాలకు తాగు, సాగునీటిని అందించి సస్యశ్యామలం చేసేందుకు సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు ఎవరూ నమ్మొద్దన్నారు. తొలుత వైస్ చైర్మన్ పులి శాంతి, దాసరి పద్మ, దాసరి మురళీ కృష్ణ, మోహన్ స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుర్రాకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డికి ఘన స్వాగతం పలికి, సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు దాసరి పద్మ, గోవర్ధన్‌రెడ్డి, దేవకి రాజీవ్, చోప్పరపు మాధవి, సయ్యద్ రిజ్వాన ఖాలక్, దీప, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, రామనబోయిన శ్రీను, జి.లింకన్, ఎస్‌కే ఖాజా, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎస్ రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే జిలానీ, జాని, ఎస్ఎన్ రసూల్, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కంటు గురవయ్య, మీరావలి, చెంచులు, ఓబులేసు, పెద్దన్న, గ్యాస్ సందాని, మన్సూర్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, మెప్మా పీడీ తేళ్ల రవికుమార్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికే పొలం బడి

టంగుటూరు: తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంట, అధిక దిగుబడి సాధించేలా రైతును సమాయత్తపరచడమే పొలం బడి ముఖ్య ఉద్దేశమని ప్రకృతి వ్యవసాయాధికారులు ఎల్-2 విజయలక్ష్మి తెలిపారు. సోమవారం మర్లపాడు గ్రామంలో ఏఓ స్వర్ణలత కౌలు పొలంలో ప్రకృతి వ్యవయసాయ సిబ్బంది ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఎల్-1 వెంకట్రావు, ఎల్-2 విజయలక్ష్మి, ఐసీ ఆర్పీలు రైతులు పాల్గొన్నారు.

కంది, కొర్ర విత్తనాలు పంపిణీ

మర్రిపూడి: స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు కంది, కొర్ర విత్తనాలను ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ చేతులమీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేశ్ మాట్లాడుతూ.. మండలంలో ఒక్కో రైతుకు 4 కిలోల చొప్పున 132.84 క్వింటాళ్ల కందులను కొర్ర విత్తనాలు 2.48 క్వింటాళ్లు అందజేశామన్నారు.

వలంటీర్లపై పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు హేయం



పొన్నలూరులో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పవన్ వ్యతిరేకి
- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు

పొన్నలూరు: రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అన్ని రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దనే అందిస్తూ నిరంతరం శ్రమిస్తున్న వలంటీర్లపై పవన్‌కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు హేయకరమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు మండిపడ్డారు. పొన్నలూరులో సోమవారం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండిస్తూ వలంటీర్లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవలందించిన వలంటీర్లను కించపరుస్తూ మాట్లాడటం పవన్ కళ్యాణ్ అవివేకానికి నిదర్శనమన్నారు. వలంటీర్లుగా సేవలందిస్తున్న ఆడబిడ్డలను సైతం అవమానపరుస్తూ పవన్‌కళ్యాణ్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు దత్తపుత్రుడైన ప్యాకేజీ స్టార్ పవన్‌కళ్యాణ్ పసలేని ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బడుగు, బలహీన వార్గల అభ్యున్నతికి పవన్‌కళ్యాణ్ వ్యతిరేకి అని దుయ్యబట్టారు. సొంత జెండా, ఎజెండా లేని పవన్‌కళ్యాణ్ ప్రజలకు ఏమి చేస్తాడో చెప్పకుండా వారాహి యాత్ర పేరుతో కులాలు, ప్రాంతాలు, మతాలు, ప్రజల మధ్య గొడవలు పెట్టాలని చూస్తున్నాడన్నారు. ప్యాకేజీ పవన్ కళ్యాణ్ మాటలు, ప్రవర్తనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తప్పకుండా బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, గడ్డం మాల్యాద్రి, దాసరి రవి, నవులూరి మధు, కాటూరి రంగయ్య, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, కుర్రా శ్రీను, కల్లూరి మాలకొండారెడ్డి, కర్నా మస్తాన్‌రెడ్డి, సగిలి శ్రీనివాసులరెడ్డి, గొర్రెపాటి మహేష్, గుత్తి భాస్కర్, కుంకు మాల్యాద్రి, బీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి

- కలెక్టర్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



ఆస్పత్రిలో థియేటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిని కలెక్టర్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌లు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బంది రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది కొరతను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డీసీహెచ్ ఎస్ఎన్ మూర్తిని ఆదేశించారు. ఆస్పత్రిలో రోగులకు ఎన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయని, ఎన్ని రకాల రక్త పరీక్షలు చేస్తున్నారు. ఎన్ని సర్జరీ డెలివరీలు చేస్తున్నారని సూపరింటెంట్ అబ్దుల్ కలాంను ప్రశ్నించారు. మత్తు వైద్యుడు లేకపోవడం వల్లే ఆపరేషన్ డెలివరీలు జరగడం లేదని సూపరింటెంట్ చెప్పారు. తక్షణ మత్తు వైద్యున్ని నియమించాలని డీసీహెచ్‌కు చెప్పారు. ఆస్పత్రిలో ఇన్‌పేషంట్లు లేకపోవడంతో ఎమ్మెల్యే బుర్రా సూపరింటెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సరైన సేవలు అందించడంతో పాటు, రోగుల పట్ల ఆప్యాయత పలకరించినప్పుడే ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. తక్షణం స్పందించిన కలెక్టర్ మరో సారి తాను, ఎమ్మెల్యే విజిట్‌కు వస్తామని అప్పుడు కూడా ఇన్‌పేషంట్లు తక్కువగా ఉంటే తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆస్పత్రికి కావాల్సిన తక్షణ మందులు, నిధులు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని, ఆస్పత్రిలో పాతభవనం పెచ్చులూడుతూ ప్రమాదాలు జరుగుతున్నందున తక్షణం మరమ్మతులు చేయించాలని డీసీహెచ్‌కు ఆదేశించారు.

డయాలసిస్ కేంద్ర నిర్వహణపై సంతృప్తి

ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే అక్కడ అందుతున్న సేవలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. డయాలసిస్ కేంద్రంలో విద్యుత్ సమస్య రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని మేనేజర్, సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. డయాలిసిస్ కేంద్రంలో కిడ్నీ బాధితులతో మాట్లాడి అందుతున్న సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిని జిల్లా ఆస్పత్రిగా మార్చేందుకు కావాల్సినంత స్థలం ఉన్నట్లు ఎమ్మెల్యే వివరించి, ఆస్పత్రి ప్రాంగణాన్ని చూపించడంతో.. చూసిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణం వంద పడకల ఆస్పత్రిగా మార్పుకు జీ ప్లస్ భవనాలు నిర్మించుకోవాలని డీసీహెచ్‌కు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఆర్డీఓ టీ అజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులున్నారు.

నేడు ఉప్పలపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

కొండపి: మండలంలోని కె.ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. లక్ష గడపలు పూర్తవుతున్న సందర్భంగా ఉదయం 7.30 గంటలకు టంగుటూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పవన్‌కళ్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

కనిగిరి రూరల్: సేవకు మారుపేరుగా పనిచేస్తున్న వలంటీర్ల వ్యవస్థపై పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ధ్వజమెత్తారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో సోమవారం రాత్రి జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేవలం గౌరవ వేతనంతో కష్టపడి పనిచేస్తున్న వలంటీర్లపై ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న వలంటీర్లపై తప్పుడు ప్రచారం చేస్తున్న పవన్‌కళ్యాణ్ తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పార్టీ రాష్ట్ర నాయకులు చింతంగుంట్ల సాల్మన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, రాష్ట్ర వాసవీ సత్రా సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



గ్రామసచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా, పక్కన నాయకులు

పామూరు: సచివాలయ వ్యవస్థ ద్వారా జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, రాజ్యాధికారంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కలలను సాకారం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని నుచ్చుపొదలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని సోమవారం రాత్రి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేడు లబ్ధిదారుల ఇంటికే అందుతున్నాయన్నారు. ఇప్పటికే 98 శాతానికి పైగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని, ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలతో పథకాలు దూరమైతే వారికి కూడా సమస్యను అధిగమించి పథకాలు వచ్చేలా చూస్తామన్నారు. అర్హత ఉన్నవారు రేషన్‌కార్డు, నివేశనాస్థలం, కాలనీలకు, ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, వారికి కూడా త్వరితగతిన అందేలా చూస్తామన్నారు. ముందుగా స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యే బుర్రాకు ఘనస్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ పిన్నిక వెంకట రమణమ్మ, గోళ్ల వెంకటేశ్వర్లు, పిన్నిక రత్తయ్య, దారపనేని కొండబాబు, సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, పోతల రమేష్, కోలనీడి రామక్రిష్ణ పాల్గొన్నారు.

అన్య పదార్థాలు లేని పొగాకు తీసుకురావాలి

టంగుటూరు: వేలం కేంద్రానికి అన్యపదార్థాలు లేని పొగాకు తీసుకొచ్చి సరైన ధర పొందాలని రైతులకు వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. సోమవారం స్థానిక పొగాకు వేలం కేంద్రానికి కె.ఉప్పలపాడు, పొందూరు, ఆలకూరపాడు, అనంతవరం, పాలేటిపాడు, జయవరం, రావివారిపాలెం గ్రామాల రైతులు 1,097 బేళ్లు తీసుకురాగా 1050 కొనుగోలయ్యాయి. 70 పొగాకు బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. గరిష్ట ధర రూ.245, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.223.25 పలికింది. వేలంలో 36 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

టంగుటూరు: మండలంలో ఆలకూరపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఎం.బాల ఈశ్వరరెడ్డి, పీవీ రామిరెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. వారి సేవలను గ్రామ పెద్దలు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్సు చైర్మన్ వాకా వెంకటేశ్వర్లు, ఎంఈఓ చెంచు పున్నయ్య, ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు బాలాజీ, సర్పంచి ఝాన్సీ, కళ్యాణరావు, ఆలం రామారావు, బ్రాహ్మణకాక వేణు తదితరులు పాల్గొన్నారు.